

KAPAALA DURGAM (Children's Folk Novel)
by DASARI SUBRAHMANYAM
కపాల దుర్గం
జానపద నవలా సమ్రాట్
దాసరి సుబ్రహ్మణ్యం
'ప్రమోద' పిల్లల మాసపత్రికలో ప్రచురించిన మరో ఉత్కంఠభరిత సీరియల్ నవల ఇది! హాస్య వ్యంగ్య చమత్కార సంభాషణలతో ఆబాలగోపాలాన్నీ అలరించే కథాకథనం! ప్రియతమ్; కిరణ్; మల్లేశ్వర్; మురళి; నీలి చిత్రాలు ప్రత్యేక ఆకర్షణ!
254 Pages :: Price : ₹ 150/-
ISBN 978-93-81931-00-4
CHANDRA
కపాల దుర్గం
దాసరి సుబ్రహ్మణ్యం
కపాల దుర్గం
జానపద నవలా సమ్రాట్
దాసరి సుబ్రహ్మణ్యం
KIRAN

# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు - సంకలనాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | **రసికరాజ తగువారము కామా?** | వసుంధర | . . . | రు. 72-00 | రు. 60-00 |
| 2. | **నేనూ-చీకటి** (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 3. | **కాశీభట్ల వేణుగోపాల్ కథలు** | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 4. | **కథామహల్ - 2001** | 20 మంది రచయితలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 5. | **బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు** | కవన శర్మ | . . . | రు. 75-00 | రు. 60-00 |
| 6. | **కథామహల్ - 2002** | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 7. | **'రచన' కార్టూన్లు** | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 8. | **దిగంతం** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 9. | **మంచుపూవు** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 10. | **చిరునవ్వు వెల ఎంత?** *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 11. | **హంసగీతం** *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 12. | **ఈతరం స్త్రీ** *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 13. | **కథావాహిని - 2003** | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 14. | **తపన** *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 15. | **శ్రీరాముని దయచేతను..** *(నవల)* | వసుంధర | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 16. | **కథావాహిని - 2004** | 34 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 17. | **పసిడి మనసులు** | జి. జానకీశాస్త్రి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 18. | **కథావాహిని - 2005** | 30 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 19. | **'రచన' అనువాద కథలు** | 30 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 20. | **'రచన' అనువాద నవలలు** | ముగ్గురు రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 21. | **సాలెగూడు** www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 22. | **కథావాహిని - 2006** | 27 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 23. | **కథాప్రహేళిక కథలు** | వివిన మూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 24. | **ఔనా...!** | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 25. | **చంద్ర కార్టూన్లు** | చంద్ర | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 26. | **విలువల వెల ఎంత?** | ఎలక్ట్రాన్ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 27. | **ఐసిసియు** *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 28. | **వీరవిక్రమార్కము (అను) బొమ్మలు చెప్పిన కథలు** | పాలెపు బుచ్చిరాజు | . . . | రు. 80-00 | రు.70-00 |
| 29. | **తెలుగు నాటక సాహిత్యం-హాస్యరస పోషణ** | ఎన్. తారక రామారావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 30. | **కథావాహిని - 2007** | 26 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 31. | **కథావాహిని - 2008** | 24 మంది రచయితలు | . . . | రు. 130-00 | రు. 110-00 |
| 32. | **అందేవ్ కథలు** | అందే గోపాలకృష్ణమూర్తి | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 33. | **కథావాహిని - 2009** | 36 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 34. | **మా కుటుంబం** *(హాస్యరచనా తోరణం)* | కవనశర్మ | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 35. | **కోతి రాతలు** *(ఇకిలింపుల హాస్య కదంబం)* | కవనశర్మ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 36. | **కథావాహిని - 2010** | 28 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 37. | **దాసరి సుబ్రహ్మణ్యం కథలు** | 39 కథలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 38. | **అగ్నిమాల** *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | | రు. 60-00 | రు. 50-00 |
| 39. | **మృత్యులోయ** *(పిల్లల రంగుల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 40. | **మనిషి మరక** | అక్కినపల్లి సుబ్బారావు కథలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 41. | **ది ఎపిడమిక్ - హెచ్‌వైడి వైరస్** *(నవల)* | డా. చిత్తర్వు మధు | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 42. | **కథావాహిని - 2011** | 21 మంది రచయితలు | . . . | రు. 120-00 | రు. 100-00 |
| 40. | **తెలుగు కవుల అపరాధాలు** | ఇంద్రగంటి శ్రీకాంతశర్మ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 43. | **ఒకే ఒక్క మిథునం** *(10 కాపీలు)* | శ్రీరమణ | . . . | రు. 400-00 | రు. 300-00 |
| 39. | **కపాల దుర్గం** *(పిల్లల బొమ్మల జానపద నవల)* | దాసరి సుబ్రహ్మణ్యం | . . . | రు. 150-00 | రు. 130-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిష్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P. పద్ధతి లేదు.** DD to be drawn in favour of 'VAHINI BOOK TRUST' payable at 'HYDERABAD'.

వాహిని బుక్‌ట్రస్ట్

సంపుటి: 11
సంచిక : 10
జనవరి: 2012

# రచన
ఇంటింటిపత్రిక

230

పేజీలు : 100
వెల : ₹ 25/-

ముఖచిత్రం : 'ఆంధ్రపత్రిక' వ్యవస్థాపక సంపాదకులు శ్రీ శివలెంక శంభుప్రసాదుగారు

చిరునామా : 1-9-286/2/P; "యడ్లపాటివారి ఇల్లు"; విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర); హైదరాబాద్ - 500 044.
ఫోన్:(ఆ): 040 - 2707 1500 :: (ఇ): 040 - 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com ; www.rachana.net*

సంపాదకీయం..... 5

శ్రీ శివలెంక శంభుప్రసాద్‌గారి శతజయంతి ముగింపు సందర్భంగా ప్రత్యేకరచనలు 57-87

## కథ

కథాపీఠం కథ :: రూపాంతరం
- పోలాప్రగడ జనార్దనరావు 24

## ప్రత్యేక రచనలు

శంభుప్రసాద్ - కుటుంబం
- శ్రీమతి పసుమర్తి నాగేశ్వరమ్మ, కుమారి శివలెంక రామాయమ్మ (కుమార్తెలు) 58

రచయితల స్వాతంత్ర్యం కోసం ధర్మయుద్ధం చేసిన శంభుప్రసాద్
- శ్రీ నోరి నరసింహశాస్త్రి 62

అసలు సిసలు తెలుగు వెలుగు
- శ్రీ ముళ్లపూడి వెంకటరమణ 74

జన్మాంతర సౌహార్దము
- శ్రీ మద్దాలి సత్యనారాయణశర్మ 75

శంభుప్రసాద్‌గారి రచనలు 81

The Last word : A Tribute
- Dr. Pasumarthi S.N. Murthi 84

## శీర్షికలు

పజిలింగ్ పజిల్ - 230
నిర్వహణ : సుధామ 8

సాహితీ వైద్యం - వసుంధర 48

అమృతవర్షిణి - డా॥ కె.వి. రమణ 88

## సీరియల్ రచనలు

కుజుడి కోసం
- డాక్టర్ చిత్తర్వు మధు 12

పిల్లకోతి కిచకిచలు
- వై. శేషతల్పశాయి 30

ఆకాశవాణిలో నా అనుభవాలు
- డి. వెంకట్రామయ్య 93

అమెరి'కాకమ్మ'కబుర్లు
- వంగూరి చిట్టెన్ రాజు 96

## విశేష రచన

ఓ గుండమ్మ కథ
- శ్రీదేవీ మురళీధర్ 89

వచ్చే సంచికలో .....



సమగ్ర పరిచయం!

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika.
All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**
కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**
**పచిపాల మార్కెటింగ్**
3-6-136/6, స్ట్రీట్ నెం. 17
హిమయత్‌నగర్,
హైదరాబాద్-29
ఫోన్ : 040 - 40077558
మొబైల్ : 9848630702
***సంపాదకుడు***
**వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి**
***అసోసియేట్ ఎడిటర్***
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***

అలనాడు *'ఆంధ్రపత్రిక'* సిబ్బంది ఆప్యాయంగా గౌరవాభిమానాలతో *'అయ్యవారు'* అని పిలుచుకునే శ్రీ శివలెంక శంభుప్రసాద్‌గారు ఆ తర్వాతి తరాలలోని తెలుగు పత్రికా సంపాదకులకు మార్గదర్శకులయ్యారన్నది నిర్వివాదాంశం! ఇంతకన్న వారి గురించి ఎక్కువ చెప్పబూనడం దుస్సాహసమేననిపించుకుంటుంది.

మా తండ్రిగారు శ్రీ యడ్లపాటి వేంకట సుబ్బారావుగారు కవి, రచయిత, విమర్శకులు. ఆయన రచనలు *'ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచిక'*లలో తరచూ ప్రచురితమయ్యేవి. 1922లో *'మనుచరిత్ర విమర్శనము'*; 1925లో *'రామాయణ నీతిసారము'*; 1926లో *'సూర్యనార్యుని ప్రేమవర్ణనలు'* ప్రచురింపబడిన *'ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచికలు'* లభ్యాలు. *'ఆంధ్రపత్రిక'*కి వారి ఆస్థాన రచయితల ఫొటోలను ప్రత్యేకంగా *'సంవత్సరాది సంచిక'*లలో ప్రచురించే సంప్రదాయం ఉండేది. అలా 1925 *'ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచిక'*లో మా తండ్రిగారి ఫొటో ప్రచురింపబడింది. *'భారతి'*లో ఛందోబద్ధ కవిత్వం రాసిన దాఖలాలు ఉన్నాయిగానీ అవి అలభ్యాలు. అలా మా కుటుంబానికి *'ఆంధ్రపత్రిక'*తో 1920లలోనే అనుబంధం ఏర్పడింది.

ఆప్తమిత్రుడు రాంబాబూ, నేనూ విడివిడిగానూ, కలిసీ రకరకాల పెట్టుడు పేర్లతో *ఆంధ్రప్రభ, యువ* మొదలైన పత్రికలో రచనలను 1960-64లలో ప్రచురించినా *'వై.రాంబాబు & శాయి'* అనే జంట పేర్లతో రాసిన *'కల్పన'* కథ అచ్చయింది *'ఆంధ్ర సచిత్ర వారపత్రిక' (25-12-1964)*లోనే కావడం యాదృచ్ఛికం! ఆ తర్వాతి కాలంలోనూ మా కథలు ఎక్కువగా అచ్చయింది *'ఆంధ్ర సచిత్ర వారపత్రిక'*లోనే! ఆ విధంగా కొన్ని దశాబ్దాల తర్వాత మళ్లీ *'ఆంధ్రపత్రిక'*తో మా కుటుంబానికి అనుబంధం ఏర్పడింది.

*'రచన'* ప్రారంభించిన తొలి రోజుల్లోనే శ్రీమతి శివలెంక కామాక్షమ్మగారు చందాదారులైనారు. ఆవిడ రెండు మూడు సార్లు ఫోన్ చేశారు కూడానూ! *'మా 'భారతి'ని మళ్లీ చూసుకుంటున్నట్లుంది'* అనడం ఓ తీపిగుర్తు! ఆవిడ కాలం చేశాక శ్రీ శివలెంక రాధాకృష్ణగారు *'రచన'*తో అనుబంధం కొనసాగించారు. వారి మరణం తర్వాత *'ఆంధ్రపత్రిక'* కుటుంబంతో అనుబంధం తెగిపోయింది గదా అనుకున్నాను. కానీ -



శ్రీ శంభుప్రసాద్‌గారి శతజయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా విశేష సంచిక తేవాలన్న సంకల్పంతో ఎన్నో విధాలుగా ప్రయత్నించినా ఆయన గురించిన సమాచారం తగినంత లభ్యం కాలేదు. ఆ ప్రయత్నాల్లో భాగంగా మిత్రులు రామవరపు గణేశ్వరరావుగారు శ్రీ మద్దాలి సత్యనారాయణశర్మగారి ఆధ్వర్యంలో శతజయంతి సావనీర్ వెలువడిందన్న వార్త చెప్పి, దాన్ని సంపాదించి ఇచ్చేరు. అందులోని వ్యాసాలను, ఫొటోలను వాడుకునేందుకు డా॥ పసుమర్తి సత్యనారాయణమూర్తిగారిని సంప్రదించినప్పుడు, "....చిన్న పత్రిక అంటారేమిటి - నేను సైలెంట్ ఎడ్మయిరర్‌ని. మా ఆవిడ తొలినుంచీ *'రచన'* చందాదారు" అన్నారు. ఆవిడ శ్రీ శంభుప్రసాద్‌గారి పెద్ద కుమార్తె నాగేశ్వరమ్మగారని తెలుసుకున్న మీదట ఆవాక్కయ్యేను. ఈ రకంగా మళ్లీ *'ఆంధ్రపత్రిక'* కుటుంబంతో అనుబంధం పునరుద్ధరింపబడిందన్నమాట అనుకుని ఎంతగానో సంతుష్టుడనయ్యేను.

తాము ప్రచురించిన సావనీర్‌లోని వ్యాసాలనూ, ఫొటోలనూ *'రచన'*లో పునఃప్రచురించడానికి పెద్ద మనసుతో అంగీకరించిన డా॥ పసుమర్తి ఎస్.ఎన్.మూర్తిగారికి కృతజ్ఞతాభివందనాలు!

*'సంపాదకుల సంపాదకుడు'* శ్రీ శివలెంక శంభుప్రసాద్‌గారి దివ్యస్మృతికి ఈ సంచికను అంకితం చేస్తూ....

**230**

ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

# ఉత్తరం రచన



చాలా సంవత్సరాల తర్వాత విజయవాడ రైల్వే స్టేషన్‌లోని బుక్‌స్టాల్‌లో 'రచన'ను చూసినప్పుడు, ఎన్నో రోజుల నుంచీ వెతుకుతున్న స్నేహితురాలివలె కన్పించింది. విప్పి చూద్దునుకదా! నవంబరు సంచిక ఆద్యంతం ఒకే గంటలో చదివించింది.

ఈ సంచికలోని కథలు అన్నింటిలోనూ తలమానికమైనది 'ఇచ్చట కలలు అమ్మబడును' – కర్రి శివాజీగారి రచన. ఒక పేద ఇంటిపిల్ల స్వశక్తిని నమ్ముకుని ఎలా పైకి వచ్చిందో తెలిపే ఇలాంటి కథలు ఈ రోజుల్లో చాలా అవసరమని నా నమ్మకం. ఎందుకంటే అమ్మా, నాన్నలు అన్నీ అమర్చిపెట్టి చదువుకోమని పంపిస్తుంటే, పరీక్షల్లో మార్కులు తక్కువ వచ్చాయనో, లేదా నాన్న పాకెట్‌మనీ సరిగ్గా ఇవ్వలేదనో లాంటి చిన్న చిన్న కారణాలకే ఆత్మహత్యకు పాల్పడే ఈ రోజుల్లో, ఈ కథ నిజంగా స్ఫూర్తి నిస్తుందని, అనుకుంటున్నాను. 'ఆడపిల్లని చదివించండి, ఆడపిల్లని చంపొద్దు' లాంటి నినాదాలతో ప్రభుత్వం నిజంగా ఎంతమందికి సహాయం చేస్తోంది? సమాజం దీనిని ఏ రకంగా తీసుకుంటోంది? మార్పేమైనా వస్తోందా? అన్న విషయాలను చక్కగా విశదీకరించారు రచయిత ఈ కథలో. ఒక సమాజ సేవకులనబడేవారు ఎంత 'నిస్వార్థంగా' 'సేవ' చేస్తున్నారో కూడా విశ్లేషించారు రచయిత. ఇక చదువుకోనని తల్లులలో, తమ పిల్లలు చదువుకోవాలనే తపన ఎలా ఉంటుందో విపులీకరించారు. ఇక ప్రస్తుత కార్పొరేట్ కళాశాలల పనితీరు, పేరు ప్రతిష్టలపై అవి పడే ప్రాకులాట, సమయానుకూలంగా రచయిత ఉదహరించటం బాగుంది.

ఇక కథాపీఠం కథ "మరమనుషులు" ఈనాటి మహిళల ఆలోచన్లని చక్కగా చిత్రీకరించింది. ఒక సున్నిత మనస్కురాలైన మహిళ ఆలోచన్లనీ రచయిత్రి ఆలోచింపచేసేవిగా, విశదీకరించిన విధానం బాగుంది. నిజమే! మాధవి ఆలోచించినట్లుగా ఎదుటి మనిషిని అర్థం చేసుకుందాం కొంచెం అహంకారపు పొరలు తొలగించి అనే ఆలోచనా విధానాన్ని అలవర్చుకోగలిగితే సగానికి సగం సమస్యలు తగ్గుతాయేమోనని నా అభిప్రాయం. రాను రాను మనిషిలో సున్నితత్వము మాయమైపోతోంది. స్పందించే గుణం తగ్గిపోతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఈ కథలు లాంటి కథలు మరిన్ని రావాలని కోరుకుంటున్నాను. జీవితం చాలా చిన్నది. ఈ కాస్త సమయంలో ఈర్ష్యా, అసూయ, ద్వేషాలలో ఉండకుండా మానవుడి కుండే సహజగుణాలైన దయ, క్షమ, సున్నితత్వం లాంటి గుణాలు పెంపొందించుకుంటే చాలా బాగుంటుంది.

ఇక 'మమతానుబంధం' – అల్లాడ స్నేహలతగారు మమతలన్నీ, అనురాగాల్నీ, బాగా విశదీకరించారు. ఏదో ఒక సినిమా కథ చదివినట్లుగా అన్పించింది. 'నవ్వు – నవ్వించు' – మంధా భానుమతిగారి కథలో కష్టాలన్నీ కుప్పబోసినట్లుగా చిత్రీకరించారు కథానాయిక పాత్రని. కథ పేరు చూసి హాస్యంగా ఉంటుందేమో అని ఆశించిన నాబోటి వాళ్ళకి కొద్దిగా నిరాశనే కలిగించింది ఈ కథ. ఎన్ని కష్టాలు వచ్చినా సమాజంలో ఓపిగ్గా నిలదొక్కుకుని, భారతస్త్రీ సహనశక్తికి హద్దులే లేవు అని అన్పించింది. ఈ కథ చదివిన తరువాత 'త్యాగశీలివమ్మా మహిళా అనురాగ శీలివమ్మా' అన్న పాట గుర్తుకు వస్తుంది.

ఆనాటి మధుర స్మృతులుగా మాకందిస్తున్న 'జ్యోతి' పత్రికలో వచ్చిన "ఎవరి పత్రిక వారిదే" – ఎమ్.వి.ఎల్‌గారి చురక ఆనాటి నుంచీ ఈనాటి వరకూ నిత్యనూతనమే! ఎందుకంటే మన తెలుగువారికి పత్రిక 'కొని' చదివే అలవాటు లేదు కదా! ఇక సోమంచి యజ్ఞన్నశాస్త్రిగారి "*నిత్యానందంగారి విజ్ఞాన యాత్ర*" కథ, కథనం ఆద్యంతం సుపర్బ్!

'కుచేలుడు' కథాపీఠం కథ ఒక వైవిధ్యభరితమైన ఆలోచనని కలిగించింది. ఎంత ఎత్తుకు ఎదిగినా తన మూలాల్ని మర్చిపోని స్నేహితుడు ఒకడైతే, తనేంటో నిజంగా తెలిసిన స్నేహితుడు మరొకడు. వీరిద్దరి మధ్య అంతరాలు, వారిద్దరూ ఒకరినొకరు అర్థం చేసుకున్న విధానం కథని చాలా ఆసక్తికరంగా చదివింపచేశాయి.

'*విజయ పెళ్ళి*', '*వానాకాలం సాయంత్రం*' కొత్త ముగింపులతో ఆద్యంతం చదివించాయి.

'అమృత వర్షిణి' శీర్షికలో డా॥ కె.వి.రమణగారి 'వేదన' జీవిత అర్థాన్ని సూత్రీకరించింది.

– *యం. శారద (న్యూ ఢిల్లీ)*

'రచన' డిశెంబరు – 2011 సంచిక – ఆగష్టు – 63 నాటి 'జ్యోతి' ముఖచిత్రంతో అలరించి, బాపు 'గీతా' సొగసుల్ని ఆవిష్కరించింది. ముఖ్యంగా మీ 'అభిరుచి' వల్ల ఆ పాత మధురాల్ని ఇలా మేము అందుకోగలుగుతున్నాం.

'రచనలో రచనలన్నీ' వేటికవే ప్రత్యేకం! 'వసుంధర'గారి 'సాహితీవైద్యం' ఇలాగే కొనసాగాలి. వారి కృషి అభినందనీయం.

## త్వరలో....
### కొత్త సీరియల్ ప్రారంభం
# సరిగంగ స్నానాలు
## భాగవతుల రామారావు

'రచన'లో చిన్న కథల పోటీ, కవితల పోటీ ప్రకటించాలని మా కోరిక.

'రచన'కు సంపాదకవర్గానికి, అందరికీ న్యూ ఇయర్ & సంక్రాంతి శుభాకాంక్షలు!!

*- యన్.కె. నాగేశ్వరరావు (పెనుగొండ)*

'జ్యోతి' "కృష్ణ సంచిక" నుండి మీరు ఎంపిక చేసి ప్రచురించిన రచనలతో డిసెంబరు నెల 'రచన' సంచిక మమ్ములను అలరించింది.

దాసరి సుబ్రహ్మణ్యంగారి రచనలను మీరు వెలుగులోకి తీసుకురావటం ఆనందంగా ఉంది. గతంలో చక్రపాణిగారి ఆధ్వర్యంలో వెలువడిన "కినిమా" పత్రికలో దాసుగారి సీరియల్ నవల (1954-55) వచ్చింది. ప్రయత్నించండి.

*- వి.సీతారామరాజు (గౌరగనమూడి)*

*(గత సంవత్సరం 'దాసు'గారి ప్రత్యేక సంచిక తయారిస్తున్న సందర్భంలో షెర్లాక్స్ హోమ్స్ పాత్ర సృష్టికర్త సర్ ఆర్థర్ కానన్ డొయాల్ రాసిన రెండు నవలల (విలయతాండవం మరియు నలుగురి సంతకాలు) అనవాదాల గురించిన ప్రసక్తి వచ్చింది. అవి దాసుగారి రచనలని మీలాగే కొందరన్నారు. కానీ అవి కొడవటిగంటి కుటుంబరావుగారి అనువాదాలని కొడవటిగంటి రోహిణీప్రసాద్‌గారు ఖచ్చితంగా చెప్పడం - దానిమీద వాదోపవాదాలు ఇంటర్నెట్‌లో జరగడం జరిగింది. చివరికేం తేలిందో మరి! అవి 'కినీమా' పత్రికలో ప్రచురింపబడినట్లు ఇటీవలే తెలిసింది. దాసుగారు రాశారని మీరంటున్న నవల పేరు తెలియజేస్తే దాని గురించి ప్రయత్నం చేయ వీలుంటుంది.*

*- సంపాదకుడు)*

జూలై 'రచన' సంచికలో చక్కటి ఇతివృత్తాలతో నిండిన కథలు, ఒకటి రెండుసార్లు చదివేలా ఉన్నాయి. ముఖ్యంగా *'శిశిర స్వప్నం'* కథ ఈనాడు ఓపికలు తగ్గి పిల్లల మీద ఆధారపడి, వారి నిరాదరణకు లోనవుతున్న వృద్ధుల వెతలు ఇతివృత్తం. అయితే వృద్ధుల బలవన్మరణాలే పరిష్కారమా? అని బాధ కలిగింది. అయితే అసలు కన్నా వడ్డీ ముద్దు అన్నట్లు తాతా మనవళ్ల అనుబంధాన్ని చక్కగా తెలియజేశారు రచయిత. ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నమై న్యూక్లియర్ కుటుంబాలు ఉంటున్న ఈ రోజుల్లో పెద్దల పట్ల గౌరవం, ఆప్యాయత - అన్నీ కొరవడు తున్నాయి కదా! అందుకే వీధి వీధికి వెలుస్తున్న వృద్ధాశ్రమాలు వృద్ధుల పాలిట ఆలయాలనిపిస్తున్నాయి.

'అప్పికట్లవారి వీధి' మొదటిభాగం సునిశిత హాస్యం, వ్యంగ్యం, కలిసి చదువుతున్నంతసేపు ఆహ్లాదంగా అనిపించింది. సుమారు ఏభై ఏళ్ల క్రితం మానాన్నగారు ఉద్యోగరీత్యా రాజమండ్రి, ఇన్నీసుపేటలోని 'పచ్చమట్టవారి వీధి'లో ఉండేవారు. ఒక సందులో రెండువైపులా దగ్గరదగ్గరగా ఇళ్ళు ఎప్పుడూ, బిందెలతో పాలు తెచ్చే పాలవారితో, కావిళ్లతో కూరలు అమ్మే వాళ్ల అమ్మకాలతో ఏదో హడావిడి. అందరూ వంటలు అయాక, మళ్లీ మధ్యాహ్నం టీలు వగైరాలయ్యాక అరుగుల మీద చేరి, గట్టిగా పిచ్చాపాటి లాడుకుంటూ, ఎదురు బొదురు ఇళ్లలో ఏం జరుగుతోందో గమనిస్తూ కాలక్షేపం చేసేవారు. అప్పుడు హైక్లాస్ కుటుంబాలనీ లేవు. అంతా మధ్య తరగతి మనుష్యులే. అరుగుల మీద వరద రాజులు, వేంకాయమ్మలాంటి వారు ఎక్కువగా దర్శనమిచ్చేవారు! ఇంట్లో వండిన వంటలు లగాయతు, పూజలు పునస్కారాలు ఎదురింటి కామాక్షి సంగతి, పొరుగింటి మీనాక్షి సంగతి చెప్పుకుంటూ, ఒకరికొకరు సాయాలు చేసుకుంటూ కాలక్షేపం చేసేవారు, మరి అపార్ట్‌మెంట్ కల్చర్ వచ్చాక ఒకే బిల్డింగ్‌లో ఇరవై కుటుంబాలున్నా ఒకరి సంగతి ఒకరికి పట్టటం లేదు ఈ రోజుల్లో!

కేవలం పజిలింగ్ పజిలే కాక పాఠకులకి ఇంకో శీర్షికని కూడా ఎందుకు ప్రవేశపెట్టరూ?

*- వేదుల పార్వతి (హైదరాబాదు)*

# జ్యోతి పిల్లకోతి కిచకిచలు

'కృష్ణసంచిక' మొత్తం శ్రీకృష్ణమయమే! అందులోని రచనలన్నీ లబ్ధప్రతిష్టులవే! దేనికదే ఒక రసగుళిక!

అందులో రెండు రసగుళికలు మల్లాదివారివి.

'రహస్యం' చిత్రంలోని 'గిరిజా కల్యాణం' యక్షగానం ఈ సంచికలోని 'కేళీగోపాలం' నుంచి గైకొన్నదే! సినిమా పరిమితుల దృష్ట్యా అది పూర్తిగా సినిమాలో ఇమడలేకపోయిందిట. కానీ ఘంటసాలగారు కచేరీలలో దాన్ని పూర్తిగా పాడేవారు. ఆకాశవాణి వారికి కూడా ఆ పూర్తి యక్షగానాన్ని పాడేరు. దాన్ని సంపూర్ణంగా విని ఆస్వాదించడం ఒక గొప్ప మధురానుభూతి! ఎన్నిమార్లు విన్నా తనివితీరని అమృతవర్షిణి!

డిసెంబరు, 23న శ్రీ వి.ఎ.కె.రంగారావుగారు కలిసినప్పుడు దీన్ని గురించి మరిన్ని వివరాలు అడిగి తెలుసుకుందామనుకునీ ఇతర కబుర్లలో పడి మరిచిపోవడం జరిగింది.

ఈ 'కృష్ణసంచిక' ఆలోచనా, రూపకల్పనా తనదేనని మాటల్లో చెప్పారు రంగారావుగారు.

(మరికొన్ని కిచకిచలు వచ్చే సంచికలో...)

జ్యోతి సచిత్ర మాసపత్రిక
బకింగ్‌హామ్ పేట, విజయవాడ-2.

మేనేజింగ్ ఎడిటర్: వి. వి. రాఘవయ్య
విడిప్రతి వెల : 60 న. పై. ఏడాది చందా ఏడు రూపాయలే
సంపుటి 1 : ఆగస్టు 1963 : సంచిక 7

పాఠక మహాశయా! ఈ నెల

## ఇదో వరస....

| | | |
|---|---|---|
| ఉత్తరాయణం | — | 10 |
| రాజకీయ వార్తావరణం | — | 13 |
| హాల గాథ - తిరుమల రామచంద్ర | — | 17 |
| కృష్ణాష్టమి - దేవులపల్లి కృష్ణశాస్త్రి | — | 18 |
| నృత్య చిత్రాలు | — | 20 |
| కూనలమ్మ పదాలు - ఆరుద్ర | — | 31 |
| రాధ పిలుపు - శ్రీవాత్సవ | — | 34 |
| కేళీ గోపాలమ్ - మల్లాది రామకృష్ణశాస్త్రి | — | 41 |
| ఆరుద్ర బాతాఖానీ | — | 48 |
| గోపిక - ఆచంట జానకిరామ్ | — | 49 |
| రహఃకేళి - సూరంపూడి భాస్కరరావు | — | 57 |
| యశోద - జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రి | — | 58 |
| తీయని కోరిక | — | 64 |
| మూగ మురళి - సి. నారాయణరెడ్డి | — | 65 |
| వంశీకుంజం - లత | — | 66 |
| తెలుగుకవుల కృష్ణుడు - ఆరుద్ర | — | 73 |
| రాధా విలాపము - పఠాభి | — | 80 |
| వినవేడుక - మల్లాది రామకృష్ణశాస్త్రి | — | 82 |
| రాధ బాధ - ఆత్రేయ | — | 90 |
| అవతార పురుషుడు - కొడవటిగంటి కుటుంబరావు | — | 92 |
| రాసక్రీడాష్టకం | — | 96 |
| తెలుగుతెరపై కృష్ణుడు - బొమ్మకంటి సుబ్బారావు | — | 98 |
| స్వరలహరి - శ్రీమతి రాధికా ఆనందకృష్ణ | — | 105 |
| ఖండిత - "నమ్రి" | — | 112 |
| చైత్రయాత్ర | — | 116 |

సంపాదక వర్గం :
నండూరి రామమోహనరావు, ముళ్ళపూడి వెంకటరమణ, బాపు, వి. ఎ. కె. రంగారావు, రావికొండలరావు

Edited and Published by V. V. Raghavaiah and Printed by him at Andhra Printers Ltd., Buckinghampet post. Vijayawada-2.

# పాత 'రచన'లు పొందే విధానం

చాలాకాలంగా కొత్తగా చేరుతున్న చందాదారులైతేనేమి, పాత పాఠకులైతేనేమి, పాత సంచికల కొరకు తరచుగా రాస్తున్నారు. ఇలా పాత సంచికలు అవసరమైన రచనాభిమానుల సౌకర్యార్థం మా దగ్గిర స్టాకు ఉన్నంతవరకూ చక్కగా బైండ్స్‌గా తయారు చేయించడం జరిగింది. ఆ వివరాలు :

| బైండ్ నెం | | సంచికలు | వెల | బరువు | పోస్టేజి | రిజిస్ట్రేషన్ |
|---|---|---|---|---|---|---|
| 12. | జన్మదిన ప్రతిష్ఠాత్మక సంచిక '99 | 5 | రు. 90/- | 750గ్రా | రు.23/- | రు. 17/- |
| 20. | జనవరి '05 - డిసెంబర్ '05 | 12 | రు. 240/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 21. | జనవరి '06 - డిసెంబర్ '06 | 12 | రు. 240/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 22. | జనవరి '07 - డిసెంబర్ '07 | 12 | రు. 240/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 23. | జనవరి '08 - డిసెంబర్ '08(విడి సంచికలు) | 12 | రు. 240/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 24. | మార్చి '09 - డిసెంబర్ '09(విడి సంచికలు) | 10 | రు. 250/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 25. | జనవరి '10 - డిసెంబర్ '10(విడి సంచికలు) | 12 | రు. 300/- | 1500గ్రా | రు.54/- | రు. 17/- |

పాత సంచికల బైండ్స్ ధరని అందులో ఉన్న సంచికలను బట్టి నిర్ణయించడం జరిగింది. ఇటీవల కాలంలో పోస్టలు రేట్లు అనూహ్యంగా పెరిగిన కారణంగా, బైండ్స్ ధరకు పోస్టలు చార్జీలు కలిపి పంపాల్సి ఉంటుంది. మూడు బైండ్స్‌కి తక్కువ కాకుండా తెప్పించుకునే వారికి రిజిస్ట్రేన్ ఖర్చులు 'రచన' భరిస్తుంది.

పాత సంచికలు కావలిసిన వారు ఆ బైండ్స్ ఖరీదును మనిఆర్డరు/డిమాండ్ డ్రాఫ్ట్ **(Drawn in favour of 'RACHANA' payable at 'HYDERABAD')** ద్వారా పంపితే తిరుగు టపాలో రిజిష్టర్ పోస్టు ద్వారా పంపగలము. ఈ అవకాశం కొద్దిగా ఉన్న స్టాకు అయిపోయేటంతవరకు మాత్రమేనని గమనించగలరు.

## ఉగాది సంచికలో ప్రారంభం!



## శ్రీ శివలెంక శంభుప్రసాద్ గారి
## శత జయంతి ముగింపు సందర్భంగా...



(26-01-1911 :: 08-06-1972)

# శంభుప్రసాద్ - కుటుంబం

**శం**భుప్రసాద్‌గారి పూర్వీకులది తోట్ల వల్లూరు. వీరి పితామహులు వీరయ్య శాస్త్రిగారు అప్పటి జమీందారు దగ్గర నుండి పెసరమిల్లి అగ్రహారముగా పొందారు. ఆయన కుటుంబముతో బాటు మరికొన్ని శివలెంక కుటుంబాలవారు పెసరమిల్లికి వెళ్లి స్థిరపడ్డారు.

వీరయ్యశాస్త్రిగారికి ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. పెద్దకొడుకు శివబ్రహ్మంగారు కాశీనాథుని నాగేశ్వరరావుగారి చెల్లెలు భ్రమరాంభగారిని వివాహమాడారు. వారి చివరి సంతానమే శంభుప్రసాద్‌గారు. ఆయనకు ఒక అన్న మల్లికార్జునరావు, ఒక అక్క కమలమ్మ వుండేవారు. వారికీ, వీరికీ వయస్సులో చాలా భేదము ఉండేది.

శంభుప్రసాద్‌గారు తొలుత పెసరమిల్లిలోనూ, బందరు జాతీయ కళాశాలలోనూ, మదరాసు బెసెంట్ హైస్కూల్ లోనూ, విద్యను అభ్యసించారు. 18వ ఏట (1929)లో మేనమామ కాశీనాథుని నాగేశ్వరరావుగారి కూతురైన కామాక్షమ్మగారితో వివాహమైనది.

తరువాత టాగోరుగారి శాంతినికేతనములో 1930-32 సంవత్సరాలలో చదివి పట్టం తీసుకున్నారు. అప్పుడు అలవడిన ఉదారభావాలు జీవితాంతము నిలుపుకున్నారు.

శాంతినికేతనము నుండి వచ్చాక 'ఆంధ్రపత్రిక', 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక', 'భారతి'లను నాగేశ్వరరావుగారి పర్యవేక్షణ కింద చూసుకుంటూ ఉండేవారు. నాగేశ్వరరావుగారు స్వాతంత్ర్య ఉద్యమంలోనూ, హరిజన గ్రంథాలయాది ప్రజాహిత ఉద్యమాల్లోనూ చాలా సమయం వెచ్చించేవారు. ఒకసారి శంభుప్రసాద్‌గారు తాను కూడా ఉద్యమంలో పాల్గొంటాననగా, 'ఇద్దరము జైలులో ఉంటే పత్రికలను చూసేవారు ఉండరు' అనగా విరమించుకున్నారు.

1938 ఏప్రిల్ 11 ఉదయం నాగేశ్వరరావుగారు క్షయ, కడుపునొప్పి వ్యాధులతో మరణించారు. అంతకుముందే 1933లో శంభుప్రసాద్‌గారికి ప్రథమ సంతానం కలిగింది. కృష్ణాష్టమి రోజు పుట్టడంచేత, శాంతినికేతనంలో ఉన్నప్పుడు రాధాకృష్ణుల ప్రేమగాధల గీతాల వలన ప్రభావితులై రాధాకృష్ణ అని పేరు పెట్టారు. తరువాత 1935లో వారికి అమ్మాయి పుట్టింది. శాంతినికేతనంలో తన ఉపాధ్యాయిని అయిన లీలా మజుందారు, తన తల్లిగారైన భ్రమరాంబగారి పేర్లు కలిపి లీలా భ్రమర అని నామకరణం చేసారు. 1938లో నాగేశ్వరరావుగారు మరణించిన రోజు రాత్రి ఆయన మూడవ సంతానం కలిగింది. తాతగారి జ్ఞాపకంగా నాగేశ్వరమ్మ అని పేరు పెట్టారు. 1940లో పుట్టిన ఆడపిల్లకు మా అమ్మమ్మ రామాయమ్మగారి పేరు పెట్టారు. 43లో పుట్టిన చివర పిల్లవాడికి మళ్లీ నాగేశ్వరరావు అని పేరు పెట్టారు.

1938లో 'ఆంధ్రపత్రిక' సంస్థ నిర్వహణ బాధ్యతను వహించాక, ఆ సంస్థ వ్యవహారాలను చక్కదిద్దడంలో నిమగ్నమయ్యారు - ముఖ్యముగా నాగేశ్వరరావు పంతులుగారు లెక్కలేకుండా చేసిన అప్పులు తీర్చడంలో. దానితో నాగేశ్వరరావుగారు చేసే దానధర్మాలు కొంత ఆగిపోవడంతో కొంతమంది శంభుప్రసాద్‌గారిని విమర్శించడం మొదలు పెట్టారు. కానీ దానిని లెక్కచేయకుండా దృఢ సంకల్పంతో అప్పులు తీర్చి, ఆస్తిని నిలబెట్టారు. 'ఆంధ్రపత్రిక'ను స్వంత కాళ్ల మీద నిలబెట్టగలిగారు. ఆయన జీవితాంతము ఆ గడ్డు కాలములో తనకు సహాయము చేసిన వారిని తలుచుకుంటూ ఉండేవారు. ముఖ్యముగా నాగేశ్వరరావుగారు చనిపోయినప్పుడు తనకు వెంటనే న్యూస్‌ప్రింట్ ఇచ్చి ఆదుకున్న రామనాథ గోయెంకాగారిని, పత్రిక ప్రకటనకు అంతరాయము కలుగకుండా సహాయము చేసిన ఆంగ్లేయ అధికారిని, రోటరీ ప్రింటింగ్ మెషిన్ కొనడానికి తనఖా లేకుండా అప్పు ఇచ్చిన బూచ్‌గారిని కృతజ్ఞతతో తలచుకుంటూ ఉండేవారు.

ఆయన ఈ పనులలో నిమగ్నమయి ఉండడం వలన కుటుంబ దైనిక సమస్యలలో అంత కలుగ చేసుకోలేదు. మా అమ్మగారు అవి చూసుకుంటూ ఉండేవారు. అమ్మ చిన్నప్పుడు ఆంగ్ల, ఆంధ్ర, సంస్కృత భాషలు, సంగీతము, చిత్ర లేఖనము అభ్యసించారు. ఉభయులు సాహిత్య చర్చలు సాగించేవారు.

మా అమ్మ నాన్నగార్ల దగ్గరి బంధువులు, వారి పిల్లలు మాతోనే ఉండేవారు. వారి పురుళ్లు పుణ్యాలు, చికిత్సలు మా ఇంట్లోనే జరిగేవి. చాలామంది కాలేజీ చదువులకు మద్రాసు

(మిగతా భాగం పత్రికలో చదవండి)

శ్రీమతి పసుమర్తి నాగేశ్వరమ్మ, కుమారి శివలెంక రామాయమ్మ (కుమార్తెలు)

# ఓ గుండమ్మ కథ

అద్భుత సహజ నటీమణి సూర్యకాంతం గురించి ఒక చిన్నపాటి పరిచయం రాయాలనుకున్నప్పుడు శీర్షిక పేరు ఏమి పెట్టాలా అని ఆలోచిస్తే – నేను కొత్తగా పెట్టేదేవిటి, 1962లో అతిరథ మహారథులు నాగిరెడ్డి–చక్రపాణిల జంట చేసిన తిరుగు లేని నామకరణం స్ఫురణకు వచ్చింది. అంత కన్నా సరైన పేరు లేదనే నమ్మకం గట్టిపడి ధైర్యం చేసి అదే పేరు ఈ చిన్న వ్యాసానికి పెట్టుకున్నాను!

తూర్పు గోదావరి జిల్లా కాకినాడ దగ్గర వెంకటరాయపురంలో,1924 అక్టోబర్ 28 నాడు నియోగి బ్రాహ్మణ కుటుంబంలో శ్రీ పొన్నాడ వెంకట రత్నమ్మ–అనంతరామయ్య దంపతులకు పదునాలుగవ సంతానంగా సూర్యకాంతం జన్మించారు. ఆరవ ఏటి నుంచే సంగీతం, నాట్యం నేర్చుకుంటూ కళాభిరుచి వ్యక్తంచేస్తూ పెరిగి సూర్యకాంతం కాకినాడలో రంగస్థల నటిగా నటనా జీవితానికి అంకురార్పణ గావించారు. హిందీ తారలు అశోక్ కుమార్, లీలాచిట్నిస్‌ల వీరాభిమాని అయిన సూర్యకాంతం మొదటి నుంచీ హిందీ చిత్ర రంగంలో ప్రవేశించి పేరు తెచ్చుకోవాలని ఉబలాటపడ్డారు. లీలాచిట్నిస్ సినీ గీతాలను, హావభావాలతో అభినయించటంలో ఆమె ఆ రోజుల్లో దిట్ట. ఆ కాలంలో మద్రాస్ లోని జెమినీ స్టూడియోలో హిందీ చిత్రాల షూటింగులు జరిగేవి. డాన్స్ ఆర్టిస్ట్‌గా నెలకు 65 రూపాయల జీతంతో వారు చేరమంటే, వారితో వాదించి, 75 రూపాయలు జీతానికి ఒప్పించి చేరారు సూర్యకాంతం.

'చంద్రలేఖ'లో బృందనృత్యంతో తెరపై మొదటిసారి మెరిసిన సూర్యకాంతం ఎన్ని రోజులు గడిచినా బృందగానాల పాత్రలు తప్ప వేరేవి రాకపోవటంతో విసుగు చెందారు. తాపీ ధర్మారావు, పి.పుల్లయ్యగార్లు ఆమె ఆసక్తిని గమనించి తెలుగు చిత్రాలలో చిరు పాత్రలలో నటించమని కోరినా ఆమె హిందీ చిత్రాలు తప్ప చెయ్యనని ఖండితంగా చెప్పారు. అయితే ఆ పట్టు వదలని విక్రమార్కులు ఆమెను ఒప్పించి 'నారద నారది'లో ఒక చిన్న వేషం వేయించారు. ఆమె మాత్రం ఆ పాత్రతో తృప్తి చెందలేదు. జెమినీ వారి కోరస్ పాత్రలతో వేసారి ఆమె జెమిని స్టూడియో నుండి బయటికి వచ్చేసారు. బొంబాయి హిందీ చిత్ర పరిశ్రమలో అవకాశాల కోసం ప్రయత్నించాలని ఎంత కోరికగాఉన్నా ఆమె ఆర్థిక స్థితి అందుకు సహకరించక ఊరుకున్నారు. 1949లో

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*



## చందాదారులు కండి!
## కొంత సొమ్ము ఆదా చెయ్యండి!

**స్వదేశీ చందా వివరాలు :**

12 సంచికలకు :: ₹ 270 మాత్రమే!
(₹ 30 ఆదా!)
24 సంచికలకు :: ₹ 510 మాత్రమే!
(₹ 90 ఆదా!)
36 సంచికలకు :: ₹ 765 మాత్రమే!
(₹ 135 ఆదా!)
48 సంచికలకు :: ₹ 1020 మాత్రమే!
(₹ 180 ఆదా!)
60 సంచికలకు :: ₹ 1275 మాత్రమే!
(₹ 225 ఆదా!)
100 సంచికలకు :: ₹ 2100 మాత్రమే!
(₹ 400 ఆదా!)
జీవిత చందా : ₹ 6000 మాత్రమే!

**విదేశీ చందా వివరాలు :**

**సర్ఫేస్ మెయిల్ ద్వారా**
12 సంచికలకు - US $ 66 (US $ 18 ఆదా!)
60 సంచికలకు - US $ 330 (US $ 90 ఆదా!)
జీవిత చందా - US $ 400

**ఎయిర్ మెయిల్ ద్వారా**
12 సంచికలకు - US $ 105 (US $ 18 ఆదా!)
60 సంచికలకు - US $ 368 (US $ 90 ఆదా!)
జీవిత చందా - US $ 450

గమనిక : విదేశీ చందాదారులు తమ చందాను రూపాయలలో కూడా చెల్లించవచ్చును.

## చందా కూపను
(కొత్త / బహుమతి / పొడిగింపు చందా)

పేరు :.................................................................................
పత్రిక పంపవలసిన
పూర్తి చిరునామా :
...........................................................................
.................................................................................
.................................................................................
.................................................................................

ఫోన్ నెం. : ఫిన్ [ | | | | | | ]

Sub. Code No. [ | | | | ]

Amount ₹ ..................................................................

D.D/Cheque/M.O. No : ........................ Date.................

To be drawn in favour of "**M/s. RACHANA**" payable at **HYDERABAD.** For outstation cheques please add ₹ **50/-** (for amounts upto ₹ 1000/-) and ₹ **.65/-** (for amounts above ₹ 1000/-) towards Bank collection charges.

Receipt No. :

Date : Siganture

రచన ఇంటింటిపత్రిక

230

1-9-286/2/P,
రాంనగర్ గుండు దగ్గర; విద్యానగర్,
హైదరాబాద్ - 500 044
ఫోన్ : 040 - 27071500

Your e-mail ID : ..............................................................

శ్రీరామనవమి సంచికలో ప్రారంభం!

రామకాండం

...కవన శర్మ...

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500 (0) 2707 7599 (R)
Corporate Office Address : "YADLAPATI's HOME"; 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044.
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020.




పూర్తిగా బాపుగారి దస్తూరీలో – రచయిత, వసుంధర, జంపాల చౌదరి గార్ల ముందుమాటలతో – 1/4 డెమీ సైజులో 42 పేజీలతో అతితక్కువ ధరకు లభ్యం!
'ఒకే ఒక్క మిథునం' పుస్తకం కావలసినవారు కనీసపక్షం 10 కాపీలు కొనాలి – ఒకటి మీకూ, మిగిలిన తొమ్మిదీ మీ స్నేహితులకూ, బంధువులకూ బహూకరించడానికి!
10 కాపీలూ ₹ 300/–లకే లభ్యం! ఎమ్.ఓ/మల్టీసిటీ చెక్/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ₹ 300/– పంపితే, ఖర్చులు భరించి రిజిష్టర్డు పోస్టులో పంపబడగలవు. V.P.P. పద్ధతి లేదు!
Cheque/DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad" and sent to : Vahini Book Trust, 1-9-286/2/P. Vidyanagar, Hyderabad - 500 044